ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -304 | పేజీలు - 8 వెల - 03/- | బుధవారం18 ఫిబ్రవరి 2026

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా వ్యూహాత్మక భాగస్వామి

**ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే హెలికాప్టర్ తయారుచేస్తాం: మోదీ**

**ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు**

**భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవి అన్న మోదీ**



న్యూఢిల్లీ: **ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లగలిగే హెలికాప్టర్‌ను తయారుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముంబైలోని లోక్ భవన్‌లో సమావేశమైన ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతకుముందు, కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్ బస్ హెచ్-125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను మోదీ, మేక్రాన్ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని అన్నారు. ఆ దేశం దశాబ్దాలుగా భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని అన్నారు. కాగా, మేక్రాన్ తన పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరగనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్నారు. మేక్రాన్ నేటి నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.

## కృత్రిమ మేధ కళ్లద్దాలు

**ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోదీ**




# విశాఖకు రాష్ట్రపతి

**స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు**

**నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు**

**మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి**



విశాఖపట్నం **ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, **మిగతాది 2లో..**

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

**నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం**

**జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు**

**రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం**

**బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్**

హైదరాబాద్, **ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..



# మండలిలో డిజిటల్ అటెండెన్స్ ఎందుకు పెట్టలేదు ?

**కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా అబద్దాల ప్రచారమేనా**

**మీడియా పాయింట్ వద్ద విపక్షనేత బొత్స ఆగ్రహం**

అమరావతి, **ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేసిన ప్రభుత్వం, అదే విధానాన్ని శాసనమండలిలో ఎందుకు అమలు చేయడంలేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, దేవదేవుడి ప్రసాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనవసర ఆరోపణలు చేశారని బొత్స ఆరోపించారు. పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని, మిగతా 2లో...



# నాలుగు వారాల్లో లొంగిపోండి

**ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం ఆదేశం**

**హైకోర్టు తీర్పుతో ఏకీభవించిన సుప్రీం ధర్మాసనం**

**రెండేండ్ల జైలు శిక్ష ఖరారు**

**ప్రత్యూష ఆత్మహత్య కేసులో దాదాపు 24 ఏళ్ల తరువాత తుది తీర్పు**

**2002లో సిద్దార్థ రెడ్డితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రత్యూష**




# మైనారిటీలంటే జగన్ కు చిత్తశుద్ధి లేదు

**సొంత జిల్లా లో కడప హజ్ హౌస్ కు ఒక్క పైసా ఇవ్వలేదు**

**మైనారిటీల పట్ల జగన్ వ్యవహార శైలిపై అసెంబ్లీలో విరుచుకుపడ్డ మంత్రి ఫరూక్**

**అమరావతిలో సకల సౌకర్యాలతో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు**

**విజయవాడ నుంచి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం**

**ప్రశ్నోత్తరాల్లో స్పష్టం చేసిన మైనారిటీ మంత్రి ఫరూక్**




# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది

**: నారా లోకేశ్**

అమరావతి, **ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** గత ప్రభుత్వం 2019-24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మిగతా 2లో...



# నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం..

**మదనపల్లి బాలిక హత్యపై హోంమంత్రి స్పందన..**



మదనపల్లి రిపబ్లిక్ న్యూస్): అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతంలో ఏడేళ్ల బాలిక దారుణ హత్య కేసుకు కారకుడైన వ్యక్తిని కఠినంగా శిక్షిస్తామని ఏపీ హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు. హత్యకు గురైన చిన్నారి తల్లిదండ్రులతో హోంమంత్రి మాట్లాడారు. వారిని రామర్శించి ధైర్యం చెప్పారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు మిగతా 2లో...

# ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత

**తెలంగాణ భవన్‌లోకెసిఆర్ జన్మదిన వేడుకలు**

**72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు**



హైదరాబాద్, **ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా **మిగతాది 2లో..**

## విశాఖకు రాష్ట్రపతి

(మొదటి పేజి తరువాయి)

ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

### ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

**ముంబై, న్యూఢిల్లీ: ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):**

భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# మండలిలో డిజిటల్ అటెండెన్స్ ఎందుకు పెట్టలేదు ?

(మొదటి పేజి తరువాయి)

దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని వ్యాఖ్యానించారు.కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారనే కారణంతో ఇందాపూర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారని, ఇప్పుడు అదే సంస్థ రూ.680కు నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. ఇందాపూర్ సంస్థకు హెరిటేజ్ ఫుడ్స్ సంబంధం ఉందని, ఇవన్నీ తాము సృష్టించిన ఆరోపణలు కాదని ? సంబంధిత సంస్థలే వెల్లడించాయని అన్నారు. ఇందాపూర్‌ను అడ్డుపెట్టుకుని హెరిటేజ్ దోపిడీకి ఎ÷-లాన్ చేసిందని, దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. సభలో ఇందాపూర్ అంశంపై చర్చకు ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు అధికార దాహంతో ఏ స్థాయికైనా వెళ్తారని విమర్శించారు. ఆయన దోపిడీపై ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు.ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో బిల్ గేట్స్ పేరు కేంద్రం తొలగించిందనే వార్తలపై రెండు మూడు రోజుల్లో స్పష్టత వస్తుందని, ఆ తర్వాత స్పందిస్తామని తెలిపారు. ఒకవేళ కేంద్రం ఆయన పేరును పక్కన పెట్టి ఉంటే, అదే సమయంలో ఏపీకి ఆహ్వానించడం సబబు కాదన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఇంటింటికీ వైద్యం అందించామని, ఈ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, రాజ్యాంగబద్ధమైన చర్యలు తీసుకోవాలంటే తీసుకోవచ్చని పేర్కొన్నారు. మొత్తానికి, అసెంబ్లీలో అమలు చేస్తున్న డిజిటల్ అటెండెన్స్ విధానాన్ని మండలిలో కూడా అమలు చేయాలని బొత్స సత్యనారాయణ గట్టిగా డిమాండ్ చేశారు.

# నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం..

(మొదటి పేజి తరువాయి)

మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఘటనపై జిల్లా ఎస్పీతోనూ మాట్లాడారు. కేసును సీరియస్‌గా తీసుకుని నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని పోలీసులను ఆదేశించారు.ఈ కేసులో మరో షాకింగ్ విషయం బయటకు వచ్చింది (ూాఅస్ప్రతీఘ్రాతీఘసవంష్ర ఎతీఅఎవ అవఝం). బాలికను హత్య చేసే ముందు నిందితుడు ఆమెపై లైంగిక దాడికి కూడా పాల్పడినట్టు పోస్ట్‌మార్టం నివేదికలో తేలిందని రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుడిపై పోక్సో కేసు కూడా నమోదవుతుందని ఆయన వెల్లడించారు. నిందితుడికి కఠిన శిక్షపడేలా కేసును ముందుకు తీసుకు వెళ్తామన్నారు. పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బాలిక స్వగ్రామానికి తరలించినట్లు వెల్లడించారు.

# జగన్ అక్రమాస్తుల కేసు

### ఐఎఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):**



వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఎఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజి తరువాయి)

దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో



పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత

(మొదటి పేజి తరువాయి)

హాజరయ్యారు.కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# నాలుగు వారాల్లో లొంగిపోండి

### ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):**

తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో దాదాపు 24 ఏళ్ల తరువాత తుది తీర్పు వెలువడింది. ఈ కేసులో నిందితుడుగా ఉన్న సిద్ధార్థ రెడ్డి నాలుగు వారాల్లో పోలీసుల ముందు లొంగిపోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో రాష్ట్ర హైకోర్టు (ఉమ్మడి ఏపి హైకోర్టు) విధించిన రెండేళ్ల జైలు శిక్షను సమర్థించింది. ప్రత్యూష మరణానికి సంబంధించి చార్జ్ షీట్ లో పొందుపరిచిన మొత్తం 12 అంశాలను పరిగణలోకి తీసుకొని తీర్పును వెలువరించింది. ఈ కేసులో హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూడ 2012 జనవరిలో సిద్ధార్థ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ప్రత్యూష పై అత్యాచారం చేసి చంపారని ఆమె తల్లి సరోజినీ దేవి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. అప్పటి నుంచి 14 ఏళ్లగా ఈ కేసులో 17 పర్యాయాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాదనలు వింది. చివరగా గతేడాది నవంబర్ లో 19న ఇరు వైపు సుదీర్ఘ వాదనల అనంతరం విచారణను రిజర్వ్ చేసింది. మంగళవారం జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్‌ల ద్విసభ్య ధర్మాసనం తీర్పును వెలువరించింది.

ఇరువైపు వాదనల అనంతరం 12 అంశాలను పరిగణలోకి తీసుకొని నిందితుడు సిద్ధార్థ రెడ్డికి హైకోర్టు విధించిన రెండేండ్ల జైలు శిక్షను సమర్థిస్తున్నట్లు వెల్లడించింది. 'గొంతు కోసి చంపడం వల్ల హత్య జరిగిందని ఆరోపణ తోసిపుచ్చుతున్నాం. కంటి, వైద్య ఆధారాలు విష ప్రయోగం వల్ల మరణాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రత్యూష తల్లి ఆరోపించినట్టు నిందితుడిపై అత్యాచార నేరం నిర్ధారణ కాలేదు. అయితేడ సిద్దార్థ న్యూరాన్ టోన్ కొనుగోలు చేశారని తేలింది. తద్వారా ఆత్మహత్యకు తను ప్రేరేపించడం నిరూపితమైంది.' అని ధర్మాసనం తీర్పులో కాపీలోని ముఖ్య అంశాలను చదివి వినిపించింది. మరోవైపు డాక్టర్ మునిస్వామి అనైతిక పోర్ట్ మార్టం రిపోర్ట్ ను అందించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. తద్వారా ఈ రిపోర్ట్ ముందస్తు, ఉద్దేశపూర్వకంగా ప్రచురించడం వల్ల కలిగే పరిణామాలపై కోర్టు మందలించింది. 'ఇద్దరు కలిసి చేసుకున్న ఆత్మహత్య ఒప్పందంలో జీవించి ఉన్న భాగస్వామి చట్టపరంగా దోషి. ఈ కారణాల వల్ల ఈ కేసును కొట్టి వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో అప్పీల్‌దారు అయిన సిద్దార్థ రెడ్డి నాలుగు వారాల్లో లొంగిపోవాలని ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు.

### 2002 ఫిబ్రవరిలో ప్రత్యూష, సిద్ధార్థ రెడ్డి కలిసి ఆత్మహత్య యత్నం

ఇంటర్మీడియట్ చదివుతుండగానే సిద్దార్థ రెడ్డితో ప్రత్యూష ప్రేమలో పడింది. ఆమె నటిగా మంచి అవకాశాలు అందుకుంటున్న సందర్భంలో ఇద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయి. దీంతో ఇద్దరు కలిసి మరణించాలని డిసైడ్ అయి, ఫిబ్రవరి 23, సాయంత్రం కూల్ డ్రింక్ లో విషం కలుపుకొని తాగారు. ప్రత్యూష మరునాడు చనిపోగా.. సిద్ధార్థ బతికాడు. దాదాపు 15 రోజుల పాటు హస్పిటల్ నుంచి సిద్ధార్థ మార్చి 9న డిశ్చార్జ్ అయ్యాడు. అయితే ప్రత్యూష ఆత్మహత్యకు సిద్దార్థనే పురికొల్పాడని సీబీఐ రిపోర్ట్ ఇచ్చింది. ఈ రిపోర్ట్ ఆధారంగా సిద్దార్థపై 306 (ఆత్మహత్యకు పురికొల్పడం), 309 (ఆత్మహత్యకు యత్నించడం) సెక్షన్ల కింద ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో తొలత 2004 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సిద్ధార్థ కు ఐదేళ్ల కారాగారశిక్ష విధించారు. అలాగే రూ.5 వేల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేశాడు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు శిక్ష కాలాన్ని రెండేండ్లకు తగ్గిస్తూ సిద్ధార్థకు డిసెంబర్ 28, 2011 లో ఉపశమనం కల్పించింది. అయినప్పటికీ ఈ కేసులో బెయిల్ కోరుతూడ 2012లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ప్రత్యూష తల్లి సరోజినీ దేవి హత్య కారణంగానే మృతి చెందారని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై తాజాగా సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించింది. హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష సబబే అని వ్యాఖ్యానిస్తూ ఈ రెండు పిటిషన్లను ధర్మాసనం తోసిపుచ్చింది.

# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది: నారా లోకేశ్

(మొదటి పేజి తరువాయి)

అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు.

ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు.

ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 2014-19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలలో నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టినట్లు తెలిపారు.

మనబడి - మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోందని అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారని అన్నారు.

2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో ఎన్నో పాఠశాలలు దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. నాటి చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ, టీడీపీ సానుభూతిపరులు పనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదని అన్నారు. గత ఐదేళ్లలో నాడు-నేడు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు పూర్తి చేయాలని గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

రిపబ్లిక్

మంగళవారం17 ఫిబ్రవరి 2026

# మైనారిటీలంటే జగన్ కు చిత్తశుద్ధి లేదు



**సొంత జిల్లా లో కడప హజ్ హౌస్ కు ఒక్క పైసా ఇవ్వలేదు**

**మైనారిటీల పట్ల జగన్ వ్యవహార శైలిపై అసెంబ్లీలో విరుచుకుపడ్డ మంత్రి ఫరూక్**

**అమరావతిలో సకల సౌకర్యాలతో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు**

**విజయవాడ నుంచి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం**

**ప్రశ్నోత్తరాల్లో స్పష్టం చేసిన మైనారిటీ మంత్రి ఫరూక్**

**అమరావతి ఫిబ్రవరి17( రిపబ్లిక్ న్యూస్):** మైనారిటీలంటే జగన్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. సొంత జిల్లా కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 25 కోట్లు మంజూరు చేసి,రూ.13 కోట్లతో భవన నిర్మాణం, సౌకర్యాలు ఏర్పాటు చేస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పెండింగ్ పనుల పూర్తికి ఒక పైసా కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హజ్ హౌస్ నిర్మాణం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు.

**హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మాణం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం**

ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నడిబొడ్డున ప్రత్యేకంగా జీవో ఇచ్చి, అసెంబ్లీలో పాస్ చేసి పదకొండు అంతస్తులతో ముంబైలో ఉన్న సెంట్రల్ హజ్ హౌస్ కు ధీటుగా చంద్రబాబు నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా హజ్ హౌస్ నిర్మించడం, సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో ఎంబార్కేషన్ సెంటర్ ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్ పేయి గారితో మాట్లాడి,ప్రత్యేక అపాయింట్మెంట్ ఇప్పించి, జస్వంత్ సింగ్ గారిని పిలిపించి కేవలం పది నిమిషాల వ్యవధిలో ఎంబార్కేషన్ సెంటర్ మంజూరు చేయించిన చంద్రబాబు నాయుడు గారి చిత్తశుద్ధి, మైనారిటీ పట్ల ఉన్న నిబద్ధత ను మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. నిష్ణాతులైన ఆర్కిటెక్ లతో ప్లాన్ రూపొందించి నిర్మించిన హైదరాబాద్ హజ్ హౌస్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లో హజ్ హౌస్ ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు.

**జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తిన మంత్రి**

రాష్ట్రం విడిపోయిన సందర్భంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఫరూక్ అన్నారు.అందుకు అనుగుణంగానే కడప జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జిల్లా కేంద్రమైన కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి చంద్రబాబు రూ. 25 కోట్లు మంజూరు చేశారన్నారు.రూ.13 కోట్లు ఖర్చు చేసి భవన నిర్మాణం, ఇతర పనులు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ తన సొంత జిల్లాలో హజ్ హౌస్ పెండింగ్ పనుల పూర్తికి ఒక్క రూపాయి కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ ఆ జిల్లా వాసి కాదా..? మైనారిటీలు అంటే ప్రేమ ఉండాలి కదా..? పులివెందులలో కూడా ముస్లిం మైనారిటీలు చాలామంది ఉన్నారు..! కదా..కానీ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పని కూడా చేయలేదని మంత్రి ఫరూక్ ఘాటుగా స్పష్టం చేశారు. హజ్ భవనంలో కరోనా పేషెంట్లను తీసుకొచ్చి అందులో పెట్టారే తప్ప ఏ మాత్రం అభివృద్ధి చెయ్యలేదని, దీన్నిబట్టి మైనారిటీల పట్ల జగన్ వైఖరి, ఎంత ప్రేమ ఉందో స్పష్టం అవుతున్నదని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కడప హజ్ హౌస్ ను పూర్తి చేసే బాధ్యత తిరిగి మనమీదే పడిందని, చంద్రబాబు హామీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు.

**అమరావతిలో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్**

అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.సి ఆర్ డి ఏ పరిధిలో 10 ఎకరాలు కేటాయించాలని మంత్రి నారాయణ గారిని కోరడం జరిగిందన్నారు. మన రాష్ట్రం– మన ఏంబార్కేషన్ సెంటర్ నుంచే హజ్ కు యాత్రికులు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ల నుంచి కాకుండా విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ. లక్ష రాయితీ ఆర్థిక సహకారం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. 2025 లో 72 మంది యాత్రికులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. ఈసారి సుమారు 540 మంది విజయవాడ కేంద్రం నుండి బయలుదేరే అవకాశముందని తెలిపారు. కడప హజ్ హౌస్ భవనం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని భవనాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. మైనారిటీ ల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం 3.44 లక్షలు



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 17,(రిపబ్లిక్ న్యూస్ )**మండలంలోని గురుజాల గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం నందు మహా శివరాత్రి సందర్భంగా జరిగిన బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి.మునుపటి కంటే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకున్నారు.కానీ ఆలయం ఆదాయం మాత్రమే తగ్గింది. మంగళవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు.శాశ్వత హుండీ 2 లక్షల 6వేల 538 రూపాయలు, తాత్కాలిక హుండీ 54వేల 727రూపాయలు కాగా,అభిషేకం టికెట్లు ద్వారా 61వేలు, కల్యాణం ద్వారా వచ్చిన కానుకలు 22వేల350 రూపాయలు, మొత్తం 3లక్షల 44వేల 615రూపాయలు వచ్చినట్లు ఈవో రాంప్రసాద్ తెలిపారు.గత 2025 సంవత్సరం ఆదాయం 5లక్షల 47వేల 108రూపాయలు వచ్చింది.దీంతో ఈ సంవత్సరం భక్తులు రద్దీ పెరిగిన ఆదాయం మాత్రమే తగ్గింది. హుండీ లెక్కింపు లో దేవాదాయ శాఖ సిబ్బంది, భక్తులు,తెదేపా నాయకులు శివారెడ్డి, రాజేశ్వరరెడ్డి, వైసీపీ నేతలు నరసింహురెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్లో
# వైష్ణవి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ






**ఎమ్మిగనూరు , ఫిబ్రవరి 17(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు పట్టణంలోని కొండవీటి ప్రాంతంలోని వైష్ణవి అకాడమీ( జూనియర్ కళాశాల) విద్యార్థులు జేఈఈ మెయిన్స్ 2026 లో ఉత్తమ ప్రతిభ చాటారు. బుధవారం ప్రత్యేక కార్యక్రమంలో వైష్ణవి అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు, వైష్ణవి గ్రూప్ చైర్మన్ జిడి లింగప్ప, కరస్పాండెంట్ సత్య సిరి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా విద్యార్థుల కఠోర శ్రమ, అంకితభావం, అధ్యాపకుల ఉత్తమ బోధన, ప్రణాళిక ఈ ఫలితాలు సాధించారని అన్నారు. ఈ ఫలితాలు మాపై మరింత బాధ్యత పెంచాయని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి కృషి చేస్తామన్నారు. తమ కళాశాల విద్యార్థి కే తరుణ్ 97.91తో జిల్లాలో టాపర్ ఒకరిగా, ఆదోని డివిజన్ లో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే మా విద్యార్థులు బి కృష్ణ చైతన్య 93.56, కే లక్ష్మీకాంత్ 91.92, ఎస్ కొంగతి మమత 86.83, ఎం సాయి యువరాజ్ 84.31 సాధించారు టాపర్ గా నిలిచిన కే తరుణ్ ప్రత్యేకంగా ఇంటి వద్ద కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం విద్యార్థిని పుష్పగుచ్చంతో అభినందించి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు ఉచిత మందుల పంపిణీ

**. ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో దివ్యాంగులకు నెలవారి మందుల పంపిణీ**

**దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు ప్రశంసనీయం: డాక్టర్ గెలివి సహదేవుడు**

**దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయి; డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల ఫిబ్రవరి 17( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో మంగళ వారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏ.ఎన్.సీ. ఆగ్రోస్ చైర్మన్ ఆత్మకూరు సుదర్శనం శెట్టి, సతీమణి రుక్మిణమ్మ సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు 16 వేల రూపాయల విలువ చేసే నెలవారి మందులను పంపిణీ చేశారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సూరన సారస్వత సంఘం




అధ్యక్షుడు డాక్టర్ సహదేవుడు పాల్గొని ప్రసంగించారు. ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం గత 24 సంవత్సరాలుగా దివ్యాంగులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ దివ్యాంగుల సేవలకు నిరంతరం సహకారం అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం దివ్యాంగులకు అవసరమైన మందులను కొనుగోలు చేసి గత 20 సంవత్సరాలుగా, ప్రతి నెల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సేవలు నిరంతరం కొనసాగుతాయని, నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల ఐఎంఏ వైద్యులు,పట్టణ ప్రముఖుల సహకారంతో గత 24 సంవత్సరాలుగా వేలాది దివ్యాంగులకు సహకారం అందించామన్నారు. ఈ సందర్భంగా గత ఐదు దశాబ్దాలు పైగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందిస్తున్న ఆత్మకూరు సుదర్శనం శెట్టి, రుక్మిణమ్మ దంపతులను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో , జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్,సభ్యులు మేడం చంద్రశేఖర్,రామయ్య,కార్యాలయ కార్యదర్శులు అలా మధు,వెంకటేశ్వర్లు, సూర్య పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**



**అనంతపురం (శింగనమల), ఫిబ్రవరి 17,(రిపబ్లిక్ న్యూస్):** రీసర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం శింగనమల మండలం చక్రాయపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే పథకం కింద చేపట్టిన 4వ విడత రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చక్రాయపేట గ్రామంలో నాలుగవ విడత రీసర్వే పనులను చేపట్టడం జరుగుతోందని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా రీసర్వే పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో గ్రౌండ్ ట్రూ థింగ్, వెట్రైజేషన్, వ్యాలిడేషన్ పనులను పరిశీలించి, రీసర్వేపై రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. రీసర్వే నోటీసులు సక్రమంగా జారీ చేశారా అంటూ ఆరా తీయగా, జారీ చేశారు అంటూ రైతులు తెలిపారు. రీసర్వేకు రైతులు సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రీసర్వేను వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి రూప్లనాయక్, తహసీల్దార్ శేషారెడ్డి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోదామును జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో స్టాకు నిల్వలను, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన బుట్ట ఫౌండేషన్



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 17,(రిపబ్లిక్ న్యూస్)** మండల పరిధిలోని మాచుమాన్ దొడ్డి గ్రామంలో గత వారం రోజులుగా మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితి నెలకొంది. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యను గ్రామ ప్రజల తరఫున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు , పోస్ట్ శ్రీనివాసులు , తిరుపతయ్య , రంగన్న , భీమన్న , బాలకృష్ణ , జయరాముడు , నాగరాజు , నాయుడు , వెంకట్ , లక్ష్మన్న , రామకృష్ణ , కేశన్న , రామయ్య , బుక్క రామకృష్ణ, చిన్న ఈరన్న , టైలర్ ఈరన్న తదితరులు కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక కి వివరించారు.ప్రజల సమస్య తెలిసిన వెంటనే స్పందించిన బుట్టా రేణుక సేవా భావంతో తక్షణ చర్యలు తీసుకోవాలని బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివనీలకంఠ కి తెలియజేయడం జరిగింది.. వెంటనే స్పందించిన శ్రీ బుట్టా శివ నీలకంఠ మార్గదర్శకత్వంలో బుట్టా ఫౌండేషన్ వెంటనే స్పందించి ప్రత్యేక మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి గ్రామానికి తాగునీటి సరఫరా ప్రారంభించింది. ఈ వేగవంతమైన చర్యతో గ్రామ ప్రజలు ఉపశమనం పొందుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యల పట్ల అప్రమత్తతతో స్పందిస్తూ అవసరమైన సహాయం అందించడం నిజమైన ప్రజాసేవకుల లక్షణమని గ్రామస్థులు అభిప్రాయపడుతూ, బుట్టా రేణుక కి, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠకి మరియు ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కెసి కెనాల్ పరిశుభ్రతలో ప్రజల పాత్ర కీలకం

**కమిషనర్ పి. విశ్వనాథ్ -కార్ల్ మార్క్స్ నగర్అశోక్ నగర్వినాయక ఘాట్ ప్రాంతాల్లో కెనాల్ పరిశీలన**

**-చెత్త పారవేతపై కఠిన హెచ్చరిక -రక్షణ వలయాల మరమ్మతులకు ఆదేశాలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 17)** కర్నూలు నగర పరిధిలోని కెసి కెనాల్ను పరిశుభ్రంగా పరిరక్షించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్ మరియు జలవనరుల శాఖ అధికారులతో కలిసి కార్ల్ మార్క్స్ నగర్, అశోక్ నగర్, వినాయక ఘాట్ ప్రాంతాల్లో కెసి కెనాల్ను ప్రత్యక్షంగా పరిశీలించారు.కెనాల్లో చెత్తాచెదారం పారవేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది, జలవనరుల శాఖ లస్కర్లు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. దెబ్బతిన్న ప్రదేశాల్లో రక్షణ వలయాలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే డ్రైనేజీ కాలువల నీరు కెనాల్లోకి చేరుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి మళ్లింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూడ నగర నడిబొడ్డున ప్రవహించే కెనాల్ నగరానికి అందాన్ని చేకూర్చే విధంగా ఉండాలని, కానీ పరిసర ప్రాంతాల ప్రజలు చెత్త పారవేయడం వల్ల అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం ఆవేదనకరమన్నారు. నీటి ప్రవాహం లేని సమయంలో పరిస్థితి మరింత దయనీయంగా మారి దోమలు తదితర విషకీటకాలు విస్తరించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. రక్షణ వలయాలను ధ్వంసం చేసి చెత్త పారవేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

కెనాల్ శుభ్రత, మరమ్మతుల కోసం ప్రజాధనం ఖర్చువుతోందని గుర్తుచేస్తూ, త్వరలో స్వచ్ఛత పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఇకపై ప్రజలు బాధ్యతతో వ్యవహరించి చెత్తను నగరపాలక వాహనాలకు అప్పగించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైకాపా హయాంలోని ఇళ్ల పట్టాలపై విచారణ చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ డిమాండ్



**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 17, (రిపబ్లిక్ న్యూస్):** ఎన్నికలు ముందు వైకాపా ప్రభుత్వం పేదలకు పంపిన చేసిన ఇళ్లా పట్టాల్లో అసలైనవి ఎన్ని నకిలీ అనే అంశంపై ప్రభుత్వం విచారణ జరపాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, స్థానికి బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ గారికి ప్రజా సమస్యలు పట్ల పలు వినతి పత్రం అందజేశారు.

**లబ్ధిదారులకు భూమి కేటాయింపు సరిగా జరగలేదు**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ, 2024 ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల్లో అసలు స్థలాన్ని చూపించకుండానే పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చామని ప్రకటించుకున్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో లబ్ధిదారులకు చట్టబద్ధమైన భూమి కేటాయింపు జరగలేదని తెలిపారు. పేదలకు ఇళ్లు కట్టుకునే స్థలం ఎక్కడ ఉందో స్పష్టత లేకుండా పట్టాలు ఇచ్చారని, ఇప్పటికీ పలువురు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేసిన వారిని నిశితంగా విచారించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ధర్నాలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు పై వెంటనే చర్యలు తీసుకోవాలి**

ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అనంతపురం జిల్లా కల్యాణ దుర్గం పట్టణంలో కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ యొక్క విధులను మానేసి ప్రభుత్వంపై నిరసనలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి శవయాత్ర చేసి ఊరేగించారని మండిపడ్డారు. 30 యాక్ట్ అమలు ఉండగా ఊరేగింపులు చేశారని, ఈ దృశ్యాన్ని పోలీసులు చూస్తూ ఉన్నారు కానీ వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి, ఆశ,మున్సిపల్ ఉద్యోగుల ను శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, ఆనంద్, పవన్ దర్శన్, నాగరాజు, గణేష్, రాజేంద్ర, సురేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులారా సెటిల్మెంట్ పట్టా మంజూరు చెయ్యండి

**బాధితురాలు చిలమకూరి ప్రమీలమ్మ వేడుకలు -రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు**

**బాధితురాలికి ఇప్పటికైనా న్యాయం జరిగేనా -జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గారికి వినతిపత్రం అందజేత**



జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కి వినతిపత్రం అందజేస్తున్న బాధితురాలు ప్రమీలమ్మ తదితరులు


**అనంతపురం అగ్రికల్చర్, ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):** అధికారులారా సెటిల్మెంట్ పట్టా మంజూరు చెయ్యండి అని చిలమకూరి ప్రమీలమ్మ అన్నారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలం సోత్రియం భూమి సర్వేనెంబర్ 94-1 లో పది ఎకరాల పొలం ప్రమీలమ్మ భర్త లక్ష్మన్న (లేట్)తండ్రి చిన్న రామప్ప ( లేట్) కు చెందిన భూమిని డాక్యుమెంట్ నెంబర్ 3525/1965 ప్రకారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా సంక్రమించిందన్నారు. ఈ ఆస్తికి సంబంధించి సెటిల్మెంట్ పట్టా మంజూరు కొరకు పలుమార్లు అధికారులు చుట్టూ తిరుగుతున్నప్పటికీ తనకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. అందులో భాగంగా కోడేరు మండలం రెవెన్యూ అధికారులు రిపోర్టు ఇవ్వకుండా తనకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితురాలు చిలమకూరి ప్రమీలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

**క్షేత్రస్థాయిలో విచారించి ప్రమీలమ్మకు న్యాయం చేసేరా**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విషయమై మంగళవారం సాయంత్రం 5 గంటలకు జిల్లా జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గారికి తను వినతి పత్రం అందజేశామన్నారు. ఈ విషయమై గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అనంతపురం, సి సి ఎల్ ఎ విజయవాడ వారు బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించినప్పటికీ ఇప్పటికీ కూడా న్యాయం జరగలేదన్నారు. క్షేత్రస్థాయిలో విచారించి రెవెన్యూ అధికారులు ప్రమీలమ్మకు గ్రౌండ్ రిపోర్టు అందజేయాల్సి ఉందని, ఈ విషయంలో తీవ్ర జాప్యం జరిగినందున తాను తీవ్ర మనోవేదనకు గురవుతున్నానన్నారు.ఎలాగైనా తమకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గారిని ఆమె వేడుకున్నారు. ప్రమీలమ్మ కు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ హామీ ఇచ్చారు.

**తనకు ఆ భూమి దక్కకుండా చేసేందుకు అధికారులు కుట్ర**

**బాధితురాలు చిలమకూరి ప్రమీలమ్మ**



సెటిల్మెంట్ పట్టా మంజూరు చేయాలని పలుమార్లు మండల తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ అధికారులలో చలనం రాలేదు.మండల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రమీలమ్మ భర్త లక్ష్మన్న ( లేట్) చనిపోయిన తరువాత తమకు సంక్రమిస్తుంది తెలిసి ... తనకు ఆ భూమి దక్కకుండా చేసేందుకు అధికారులు కుట్రపన్నారు. తనకు ఇబ్బందులకు గురిచేసి మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.మండల తహసీల్దారు కార్యాలయాలలో నాలాంటి బాధితులు చాలానే ఉన్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## మహానందీశ్వరుడిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్







**మహానంది, ఫిబ్రవరి 17, (రిపబ్లిక్ న్యూస్)** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మంగళవారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఫయాజ్ గారు ముందుగా క్షేత్ర పాలకుడైన మహానందీశ్వరుడిని, కామేశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని పవిత్ర కోనేరులను పరిశీలించారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మహానంది అత్యంత శక్తివంతమైన పుణ్యక్షేత్రమని, ఇక్కడికి రావడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆ మహానందీశ్వరుడిని ప్రార్థించానని. ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక చింతనతో పాటు క్రమశిక్షణతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నేరెళ్ల అశోక్, బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా, వినయ్, గంగిశెట్టి రాజేష్, గంగిశెట్టి మల్లికార్జున, సురేష్, చలం బాబు, వరప్రసాద్, బుగ్గ రాముడు, దీపక్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్ కుమార్, నాగరాజు, జయ కృష్ణ , జైలాన్, మహేష్ మరియు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణ నందిలో ముగిసిన ఎద్దుల బల ప్రదర్శన పోటీలు




**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రసిద్ధిగాంచిన నవనందుల్లో ప్రత్యేకమైన శ్రీ విష్ణు నందీశ్వర క్షేత్రం (కృష్ణ నంది) లో రాష్ట్ర స్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు మంగళవారం ముగిశాయి. రైతు సంబరాల్లో భాగంగా చివరి రోజు ఆరుపళ్ళ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ ప్రారంభించారు. ఆయనతోపాటు రైతు సంబరాల కమిటీ నిర్వాహకులు అయినటువంటి శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ చిట్టి బోట్ల భరద్వాజ శర్మ, వెంగళరెడ్డిపేట తెలుగుదేశం నాయకులు వెంకటాపురం శ్రీనివాసులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండమల చలమయ్య, తోట శ్రీనివాసులు, వి.రామకృష్ణ, బి.కోడూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు వడ్డే బాలుడులు పాల్గొన్నారు.రైతుల హర్షధ్వానాలు కేరింతల మధ్య హోరాహోరీగా సాగిన ఎద్దుల బల ప్రదర్శన పోటీల్లో బండి ఆత్మకూరు మండలంలోని ద్వారకా నగర్ కు చెందిన మనోహర్ రెడ్డి, మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సుంకరి సాయిశ్వర్ వృషభాలు వృషబాలు విజేతగా నిలిచాయి. బోరెడ్డి జనార్దన్ రెడ్డి పెద్ద కొట్టాల వృషభలు ద్వితీయ స్థానంలో నిలవగా రెడ్డి బుల్స్ సంజామల మండలం అక్కంపల్లి గ్రామ వృషభలు మూడో స్థానం దక్కించుకున్నాయి. అలాగే నాలుగు,ఐదు బహుమతులను కూడా గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.


# శోభాయమానం.. సిద్దేశ్వరుడి రథోత్సవం

**శివ నామస్మరణతో మారు మ్రోగిన ఓంకారం**

**నల్లమల్ల అటవీ ప్రాంతంలో విహరించిన ఆది దంపతులు**

**హర.. హర.. మహాదేవ నినాదంతో రథాన్ని ముందుకు కదిలించిన భక్తులు**





**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 17, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని అతి పురాతనమైన శైవ క్షేత్రం ఓంకార క్షేత్రంలో సిద్దేశ్వరుడి రథోత్సవం రమనీయంగా సాగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం సాయంత్రం శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి రథోత్సవం శోభాయమానంగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆ తర్వాత ఆదిదంపతులు రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ చైర్మెన్ అల్లే చెన్నారెడ్డి,ఆలయ కార్య నిర్వహణాధికారి నాగ ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర శర్మ నేతృత్వంలోని అర్చకులు చక్రపాణి, మృగపానిలు స్వామి, అమ్మవారినీ ప్రత్యేక పూజలనంతరం రథం పైకి చేర్చారు. అంతకుముందు రంగురంగుల పూలతో రథాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు. ధూప దీప నైవేద్యాలనంతరం బలిహరణ సమర్పించి రథాన్ని ముందుకు కదిలించారు. భక్తులు హరహర మహాదేవ శంభో శంకర అంటూ రథాన్ని ముందుకు లాగారు. రథం ముందు భక్తుల కోలాహలం గురువయ్యల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రథంపై ఆశీనులై ఆది దంపతులు విహరించడం కనులారా తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.క్షేత్ర పరిధిలోని ఆలయం చుట్టూ మేల తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తుల శివ నామస్మరణ నినాదాలు నల్లమల అటవీ ప్రాంతాన్ని హోరెత్తించాయి.రథోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకల్లో రథం ముందు నంద్యాలలోని ఆర్యవైశ్య మహిళలు కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం కావడంతో ఆలయ చైర్మన్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**అనంతపురం రాప్తాడు, ఫిబ్రవరి 17,(రిపబ్లిక్ న్యూస్):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన మరూరు టోల్ గేట్ వద్ద చోటుచేసుకుంది. మంగళవారం రాప్తాడు మండలం మరూరు టోల్ గేట్ వద్ద దొడ్డబల్లాపూర్ నుంచి అనంతపురం వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ప్రమాదవశాత్తు అదుపు తప్పి పక్కనే లోతైన గుంతలోకి ఫల్టీలు కొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. తలకు లోతైన గాయం, చేతికి స్వల్పంగా గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. అనంతపురం రూరల్ మండల పరిధిలోని నారాయణపురం కు చెందిన జి.దిలీప్ కుమార్ (25), కర్ణాటక ప్రాంతం దొడ్డబల్లాపూర్ వద్ద సోలార్ కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం దొడ్డబల్లాపూర్ నుంచి అనంతపురం వస్తుండగా మరూరు టోల్ గేట్ వద్ద ఉదయం 8 గంటల పైన మృతిచెందిన సంఘటన జరిగింది. స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో అంబులెన్స్ లో మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడుని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరయింది. చేతికొచ్చిన కొడుకు ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



మృతి చెందిన దిలీప్ కుమార్ (ఫైల్ ఫోటో)

# లారీ ఢీకొన్న ఘటనలో లైన్మెన్ మృతి



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్.**
కడప చెన్నై ప్రధాన రహదారిలో పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పెట్రోల్ స్టేషన్ కు చెరువు కట్ట సమీపాన ఉన్న డాబాకు మధ్యలో ఉన్నటువంటి మలుపు వద్ద లారీ ఢీకొని స్కూటర్ పై వెళుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు, వివరాల్లోకి వెళితే మంగళవారం ఈ ఘటనలో చనిపోయిన వ్యక్తి పుల్లంపేట మండలం రామక్కపల్లె గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిసింది,ఆయన పేరు చిన్నా అని వయసు సుమారు 42 సంవత్సరాలు ఉండవచ్చని ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిసింది, ఈ ఘటన మధ్యాహ్నం సుమారు రెండు మూడు గంటల మధ్యలో జరిగినట్లు స్థానికులు తెలియజేశారు వృత్తిరీత్యా ఆయన విద్యుత్ శాఖలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట సబ్ స్టేషన్ లో ఓబులవారిపల్లె లోని గడెల లకు వెళ్లే రోడ్డు సమీపన సబ్ స్టేషన్ లో విధులు ముగించుకుని స్వగ్రామమైన పుల్లంపేట మండలంలోని రామక్కపల్లెకు వెళుతుండగా ఈ ఘటన జరిగినట్లు తెలిసింది, ఆయన గురించి సబ్ స్టేషన్ లో విచారించగా ఏ ఈ కిరణ్, సహ ఉద్యోగులు అందరూ విచారం వ్యక్తం చేశారు, చిన్న చాలా మంచి వ్యక్తి అని అందరితో కలుపుగోలుగా ఉంటాడని తన పని తను చేసుకుంటూ



ఇతరులకు సహాయంగా ఉండే మంచి స్వభావం గల వ్యక్తి అని ఆయన ఈ ఘటనలో చనిపోవడం చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి మా సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నామని వారు అన్నారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తమై రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు,

# చామర్తి పార్తివదేహానికి నివాళులర్పించిన ముక్కారూపానంద రెడ్డి.





**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్.**రైల్వే కోడూరు మండలంలోని ఖ= కంఢ్రిగ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకుడు చామర్తి దశరదరాజు ఆకస్మిక మృతి తెలుసుకున్న ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆయన పార్థివ దేహాన్ని దర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు, అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు, ఈ విషాద సమయంలో పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు ముక్కా రూపానంద్ రెడ్డి ఈ సందర్భంగా చమర్తి దశరథ రాజు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు, ఆయనతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రైల్వే కోడూరు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం గ్రీన్ అండ్ బిసి డైరెక్టర్.





**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు లో అపరిస్కృతముగా ఉన్న ప్రజా సమస్యలను తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేసినట్లు రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పులేల రమేష్ బాబు తెలిపారు, నియోజకవర్గ ప్రజా సమస్యల విషయంలో మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలుసుకొని పరిస్థితిని వివరించారు, రైల్వే కోడూరు నియోజకవర్గం సెట్టిగుంట నుండి రేణిగుంట వరకు జాతీయ రహదారి గుంతలమేమై రవాణాకు ఆసౌకర్యంగ తీవ్ర ఇబ్బందికరంగా ప్రయాణికులకు మారిందని ప్రయాణికులు వాహనదారులు పలుమార్లు రాజకీయ నాయకులకు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోగా తీవ్రత ఇంకా ఎక్కువైందని ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలమార్లు ప్రజాసంఘాలు గుంతలు కలిగిన రోడ్డు విషయమై నిరసనలు రాస్తారోకోలు చేయడం జరిగింది, ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు అద్వానంగా తయారీ యాక్సిడెంట్లు కూడా జరగడం ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి సత్వరము జాతీయ రహదారి సమస్యలపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ని కోరారు, అనంతరం రైల్వే కోడూరు టౌన్ లో ఇరువైపులా రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్ ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చేయాలని అందుకు తగిన నిధులు కేటాయించి కోడూరు పట్టణం పచ్చదనం పరిశుభ్రత కలిగి రవాణా దారులకు పాదాచారులకు అందరికీ అందంగా టౌన్ ను తీర్చిదిద్దాలని ఈ విషయంలో మీరు స్పందించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే రైల్వే కోడూరు స్మశాన వాటికలో ఉన్న స్థలాన్ని శుభ్రత పరిశుభ్రత కింద శుభ్రపరిచి ఆ ప్రాంతాన్ని కూడా గ్రీన్ అండ్ బ్యూటీఫికేషన్ చేయడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ని కోరగా ఆయన స్పందించి సుముఖత వ్యక్తం చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రమేష్ బాబు తెలియజేశారు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యకర్తలు ఓబిలి చంద్రమౌళి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## కూటమి పాలనలో గంజాయి, బెల్ట్ షాపులు, అక్రమ మద్యమే మహిళలపై అఘాయిత్యాలకు కారణం..

**రిషిక ప్రియా హత్యకు పాల్పడిన సైకో గాడిని కఠినంగా శిక్షించాలని నిస్సార్ అహ్మద్ డిమాండ్..**

**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 17 - (రిపబ్లిక్ న్యూస్) -**



మదనపల్లి :- కూటమి పాలనలో గంజాయి, బెల్ట్ షాపులు, అక్రమ మద్యమే మహిళలపై అఘాయిత్యాలకు కారణమని రిషిక ప్రియా హత్యకు పాల్పడిన సైకో గాడిని కఠినంగా శిక్షించాలని నిస్సార్ అహ్మద్ డిమాండ్ చేసాడు. ఆయన భాధిత కుటుంబ సభ్యులతో కలిసి నీరుగుట్టువారిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ చిన్నారి రిషిక ప్రియా హత్య పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అసాంఘిక కార్యక్రమాలకు మత్తుపదార్థాలు కారణమని మండిపడ్డారు. మదనపల్లె ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి, ఎటూ చూసిన బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. అక్రమ మద్యం విచ్చలవిడిగా దొరకడం వలన అసాంఘిక కార్యక్రమాలు పెరిగాయని అన్నారు. అరికట్టాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. రిషిక ప్రియా హత్యకు పాల్పడిన అనుమానిత వ్యక్తిపై ఇప్పటికే పలు కేసులు వున్నాయని అలాంటి మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించేందుకు కచ్చితంగా కృషి చేస్తామని సర్ది చెప్పారు..

## ఘనంగా కల్లూరి వివాహ వార్షికోత్సవ వేడుకలు



**అనంతపురం రూరల్ , ఫిబ్రవరి 17, (రిపబ్లిక్ న్యూస్)**ప్రముఖ రచయిత కల్లూరి ఆనందరావు కళ్యాణి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయతీలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కె.శాంతరాజ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. కార్యదర్శి శాంతరాజ్ మిత్రబృందం పూల బొకే అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దంపతులు కేక్ కట్ చేశారు. వారి కుమారుడు తల్లిదండ్రులకు కేక్ తినిపించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రచయిత కల్లూరి ఆనందరావు మాట్లాడారు. మిత్రుల మధ్య ఈ వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వీటిని పురస్కరించుకొని ముగ్గురు అనాథ పిల్లలకు ఓ వృద్ధురాలికి నూతన వస్త్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, చంద్రశేఖర్, లక్ష్మన్న, రంగనాయకులు, అంకన్న, జోసెఫ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# విషాదం నింపిన చిన్నారి అదృశ్యం..

## చిన్నారిని చంపడానికి చేతులెలా వచ్చాయిరా దుర్మార్గుడా..!

**ఆ సైకో వెదవను ఉరితీయాలని కోరుతూ ట్రాన్స్ జెండర్లు ఆందోళన..**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లిలో ఏడేళ్ల బాలిక మిస్సింగ్ మిస్టరీ విషాదాంతమైంది. కులవర్ధన్ అనే నరరూప రాక్షసుడు ఇంట్లో చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. పాప ఇంటికి సమీపంలోనే అతడి ఇల్లు కూడా ఉంది. చిన్నారిని లైంగికంగా వేదించి ఆపై చేసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. మదనపల్లె వన్‌టౌన్ పోలీసులు నిందితుడు కులవర్ధన్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే నిందితుడు కులవర్ధన్ గతంలో కూడా స్థానిక మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు మదనపల్లిలోని నీరుగట్టువారిపల్లి ప్రాంతంలో భార్యాభర్తలు నివాసం ఉంటున్నారని వారికి ఏడేళ్ల కుమార్తె ఉందని సోమవారం సాయంత్రం బాలిక కనిపించకుండా పోయిందని తల్లిద్రండులు బాలిక కోసం గాలించారని ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు గాలించినా చిన్నారి ఆచూకీ లభించలేదు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పాపను ఇంటికి దగ్గరలోనే నివాసం ఉంటున్న కులవర్ధన్ బయటకు తీసుకెళ్లినట్టు సిసి ఫుటేజ్ లో కవరైంది. ఆ




చిన్నారిని లైంగికంగా వేధించి బయటకు చెప్పేస్తుందన్న ఉద్దేశంతో ఆ చిన్నారిని దారుణంగా చంపి డ్రమ్ములో కుక్కినట్లు గుర్తించారు. కుమార్తె చనిపోయిందని తెలిసి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పాప మరణంతో స్థానికంగా విషాద చాయలు అలముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది. పాప క్షేమం కోరుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు పలు ప్రసిద్ధమైన ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కానీ వాళ్ల పూజలు ఆవిరైపోయాయి.

### బాలిక హత్య కేసు నేపథ్యంలో నిందితుడి ఇంటి వద్ద ఉద్రిక్తత..

మదనపల్లెలో బాలిక హత్య కేసులో నిందితుడు కులవర్ధన్ ఇంటి వద్దకు మంగళవారం స్థానికులు వేలాదిగా తరలివచ్చారు. ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ సమయంలో ఏం జరిగిందో తెలియకపోయినా అక్కడ ఉన్న ఓ వ్యక్తిపై కొందరు స్థానికులు పిడిగుద్దులు గుద్దారు. ట్రాన్స్ జెండర్ లు పోలీసులను చుట్టూ ముట్టి నరరూప రాక్షసుడు, సైకో అంటూ హోరున నినాదాలు చేస్తూ నడిరోడ్డు పై ఉరితీయాలని లేదా తమకు అప్పగించాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మదనపల్లి వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిన్న పాపను చంపడానికి చేతులెలా వచ్చాయి రా అంటూ వీడికి తగిన శాస్తి జరగాలని శాపనార్థాలు పెట్టారు. పరిస్థితి అదుపు తప్పుతుందని భావించిన పోలీసులు జోక్యం చేసుకొని ఆ వ్యక్తిని గుంపు నుంచి పక్కకు తీసుకెళ్లారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు భారీగా పోలీసు బలగాలను మోహరించి, నిందితుడి ఇంటి పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను పోలీసులు ఇంకా వెల్లడించాల్సి ఉంది. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, కడప జిల్లా ఎస్పీ నసికేత్ విశ్వనాథ్ ఆగమేగాలపై మదనపల్లి చేరుకొని చిన్నారి తల్లితండ్రులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సైకోను కఠినంగా శిక్షిస్తానని ఆ దైర్య పడద్దని చిన్నారి కుటుంబ సభ్యులకు అండగా నిలబడిన మదనపల్లి వాసులకు భరోసా కల్పించారు..

# ఇంటర్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేలా చర్యలు..

## జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు

**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 17 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లి :- ఇంటర్ మీడియట్ పరీక్షలు పకడ్బందీగా గట్టి నిఘా మధ్య నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ ఎంతో కీలకమని, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు, తప్పిదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభమై 24 మార్చి వరకు జరుగుతాయని డిఆర్ఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు జరుగుతాయని చెప్పారు. మొదటి సంవత్సర పరీక్షలకు 14,607 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 13,328 మంది బ్యాక్ లాగ్ 615 మంది మొత్తం 28,550 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిది గంటలకల్లా చేరుకొనే విధంగా చూడాలని, పరీక్ష సమయం తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం



ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని, అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్ష కేంద్రంలో అనుమతించరని వెల్లడించారు. ప్రతి ఒక్క పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750 కు తెలియజేయవచ్చని తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని, జిరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్టీసీ బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, పారిశుధ్యం, త్రాగునీటి వసతుల కల్పనను పంచాయితీశాఖ, మున్సిపాల్టీలు పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రాలవద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ తో పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మీడియట్ పరీక్షలకు సంబంధించిన విద్య, పోలీస్, రవాణా, విద్యుత్తు, వైద్య, పోస్టల్, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి, డీఈవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ ఉత్తన్న, మున్సిపల్ శాఖ డివై ఈఈ పి శ్రావణి, డీపీఎంఓ రమేష్ బాబు, ఆర్టీసీ డిఎం ఎం.వి. ఆర్. రెడ్డి, ఇన్స్ పెక్టర్ రామాంజనేయులు, పోస్టల్ అధికారిని నీలిమ తదితరులు పాల్గొన్నారు..

## ఆస్తి, నీటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి: కలెక్టర్ డా.ఏ.సిరి

**మున్సిపల్ కమిషనర్లకు కీలక ఆదేశాలు ట్రేడ్ లైసెన్స్, భవన అనుమతుల్లో పెండింగ్‌లపై దృష్టి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 17)**

ఆస్తి పన్ను మరియు నీటి పన్ను కలెక్షన్‌లలో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో వేగం పెంచడంతో పాటు ట్రేడ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియలో కూడా పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవన నిర్మాణ అనుమతుల మంజూరులో ఆలస్యం లేకుండా చూడాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న లే అవుట్ అనుమతులను కూడా త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



# మహా(ఆ)నందం..

# మహానందీశుని రథోత్సవం...!

- మాడ వీధుల్లో మహా భక్త జనం
- చూసినవారికి చూసినంత దర్శనభాగ్యం
- మహానంది పుణ్యక్షేత్రంలో రథోత్సవ సంబరం



**మహానంది, ఫిబ్రవరి 17,( రిపబ్లిక్ న్యూస్)**

మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం జరిగిన రథోత్సవం మహా ఆనందంగా సాగింది. రథోత్సవం జరుగుతున్న శుభ తరుణంలో వేలాది భక్తులు రథాన్ని లాగుతూ నమో మహానందీశ్వరాయ నమో నమః, శ్రీ కామేశ్వరీ దేవి మాతాకు జై అంటూ నామస్మరణ చేస్తూ రథాన్ని లాగుతూ శివ భక్తిని చాటుకున్నారు. నూతన వధూవరులైన కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లతో పాటు నంద్యాల బ్రహ్మనందీశ్వర స్వామి దేవస్థానం నుంచి కల్యాణ పెద్దలుగా వచ్చిన శ్రీ గంగ, పార్వతీదేవి సమేత బ్రహ్మనందీశ్వర స్వామివార్లు రథంపై ఆసీనులయ్యారు. ఈ క్రమంలోనే ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని ఆధ్వర్యంలో రుత్వికుల మంత్రాలతో క్షేత్రం హోరెత్తింది.



సంప్రదాయం ప్రకారం తిమ్మాపురం గ్రామానికి చెందిన కమ్మరి పుల్లయ్య ఆచారి కుంభంకూడు తీసుకవచ్చాక రథానికి బలిఇచ్చారు. నంద్యాల జిల్లా న్యాయమూర్తులు అమ్మన్న రాజా, శ్రీనివాసులు, నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్, మహానంది ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, మహానంది తహసీల్దార్ రమాదేవి, రథాన్ని లాగి ఉత్సవం ప్రారంభించారు. వేలాది మంది భక్తుల నడుమ స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవం ఉత్సవ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని హీనాని పరామర్శించిన వైయస్సార్ పార్టీ కర్నూల్ నగర అధ్యక్షులు అహమ్మద్ అలీ ఖాన్

**హీనా తల్లిదండ్రులకు అండగా ఉంటానని అష్మద్ అలీ ఖాన్ చెప్పారు**



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 17, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు టౌన్ బండి మెట్ట కి చెందిన హీనా అనే 13 సంవత్సరాల అమ్మాయికి బండి మెట్ట స్కూల్లో ఒంటరి బెల్ కొట్టిన తర్వాత గ్రౌండ్లో ఆడుకుంటున్న సమయంలో అక్కడ పనిచేసే ఆయ స్కూల్లో చెత్తాచెదారం ప్లాస్టిక్ అంత చెత్తను కాల్చినారు అయితే అక్కడే ఆడుకుంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ హీన అమ్మాయికి స్కూల్ డ్రెస్ మీద అగ్గి పడి 60 శాతం వరకు కాలిపోయింది దానికి ఈరోజు తెలుసుకున్న వైయస్సార్ పార్టీ కర్నూల్ సిటీ అధ్యక్షుడు అహమ్మద్ అలీ ఖాన్ పరామర్శించారు ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోకపోయినా అతను మీకు నేను ఉన్నాను నేను చూస్తాను అని హామీ ఇచ్చి అమ్మాయి తండ్రి ఫ్రూట్ వ్యాపారి అయి ఉండడం వల్ల అతనికి వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక సహాయం అందించారు మరియు అమ్మాయి ట్రీట్మెంట్ కి ఆర్థిక సహాయం చేసినారు ఒకవేళ ప్రైవేట్ హాస్పటల్లో ట్రీట్మెంట్ చేసుకుంటాను అని అంటే దానికై ఖర్చు మొత్తం నేనే భరిస్తాను అని మాట ఇచ్చారు అహ్మద్ అలీ ఖాన్ వై.స్.ర్.పీ.సిటీ ప్రెసిడెంట్ తెలిపారు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మీ కుటుంబానికి నేను ఉన్న అన్న విషయం మర్చిపోవద్దు ఎప్పుడైనా సరే మీ ఇంటి మంచి లాగే ఎప్పుడు పిలిచినా పలికే వ్యక్తిని మీ కుటుంబ సభ్యుల్లో నేను ఒకరిని అనే విషయం ఎప్పటికీ మర్చిపోవద్దు ఎప్పుడైనా ఎక్కడైనా అవసరం అనిపిస్తే నాకు వెంటనే ఫోన్ చేయండి లేదా నన్ను కలవండి మీ కుటుంబంలో ఒక్కడిని నేను అన్న విషయం మర్చిపోవద్దు అన్నారు

## బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన

**నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు**




**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్) :**

అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందని నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు కొనియాడారు అనంతరం వారు మీడియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి పట్ల విశ్వాసానికి ప్రతీకగా ఈ బడ్జెట్ నిలుస్తుందని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం వదిలిపెట్టిన ఫీజు రీఎంబర్స్మెంట్ సహా అనేక బాకీలను తీరుస్తూనే అభివృద్ధి సంక్షేమం పెన్షన్ పెంపు పారిశ్రామిక ప్రగతి గణనీయంగా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్నాయని వెల్లడించారు. మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని లక్ష్యంతో 1200 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు అలాగే బడ్జెట్పై ఏ వేదిక పై అయినా చర్చకు సిద్ధంగా ఉన్నామని ధైర్యం ఉంటే ముందుకు రావాలని వైసిపి నాయకులుకు వారు సవాల్ విసిరారు ఇటు నంద్యాల ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రోడ్లు నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని వెల్లడించారు.....

## జిల్లాలో మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి: కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**202526లో 156 యూనిట్ల లక్ష్యం పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 17)**

ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం కింద మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏపీఎంఐపీ, డిఆర్డిఏ, బ్యాంక్ అధికారులతో కలెక్టర్ చర్చించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 156 యూనిట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 77 యూనిట్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు.



బ్యాంకుల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని ఎల్డిఎంను కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు యూనిట్ల మంజూరులో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

గ్రౌండ్ అయిన ప్రతి యూనిట్కు సంబంధించి తప్పనిసరిగా ఫోటోలు తీసి సంబంధిత పోర్టల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఏపీఎంఐపీ, డిఆర్డిఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి యూనిట్ల ఏర్పాటులో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏపీఎంఐపీ పీడీ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈడీ శ్రీనివాసులు, డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, ఎల్డిఎం రామచంద్రరావు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రామేశ్వరం స్వామి బ్రహ్మోత్సవాలకు గత పది సంవత్సరాలుగా ఏ లోటు లేకుండా వంట చేస్తున్నా జంగం మనోహర్ అయ్యా మాస్టర్ శకునాల

**బీద వాళ్ళు అంటే మీకు తోచిన అంత ఇచ్చిన ఆయన తీసుకుంటాడు**

**- ఎందుకు అంటే ఆయన శివుడు భక్తుడు**





**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 17,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శ్రీ శ్రీకాల్వబుగ్గ పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఓర్వకల్లు మండలంశకునాల గ్రామం కు సంబంధించిన జంగ మనోహరయ్య శ్రీ కాలువ బుగ్గ క్షేత్రంలో మహాశివరాత్రి కి వచ్చే భక్తులకు వంట చేస్తారుఐదు రోజులు భోజనాలు వచ్చే ప్రతి భక్తులకు తక్కువ కాకుండా వంట చేస్తారు, శ్రీ బుగ్గ రామేశ్వరంఆలయ కమిటీ వాళ్ళు చైర్మన్ వాళ్ళు ఏమి కావాలన్నా వెంటనే అతనికితెచ్చి ఇస్తారువంటకు సంబంధించిన వస్తువులు వంట మాస్టర్ కు జంగం మనోహరయ్యకు ఇస్తారు, ఆయన వంటకు సంబంధించిన ఏ ఒక్క చిన్న వస్తువు లు కూడా వేస్ట్ కాకుండా వంటలు చేస్తారు భక్తులకు చాలా మంచిగా భోజనాలు చేసి వాళ్ళకి అందిస్తుంటాడు దాదాపుగా వీళ్ళ గత పది సంవత్సరముల నుండి వంట చేస్తున్నారు వీళ్ళ వచ్చే భక్తులకు చాలా రుచికరమైన భోజనం అందిస్తారు వీళ్ళ దేవస్థానం తరపున ఎక్కువ ఫలితం ఆశించకుండా వంట చేస్తారు ఎందుకంటే దేవునికి వచ్చే ప్రతి భక్తుడు తింటారు కాబట్టి వంట మాస్టర్ ఎక్కువ డబ్బులు ఆశించడు ఇటువంటి వంట మాస్టర్లు దొరకడం చాలా కష్టం ఇలాంటి వాళ్లకు మన వంతు వాళ్లకు మనము సహకరించాలి వీళ్లకు శ్రీ బుగ్గారామేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అలాగే వచ్చే ప్రతి భక్తుడు భోజనం చేయాలని కోరుకుంటున్నాము ఆ దేవుని ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు వంట మాస్టర్ లపై ఉండాలని శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్న వేలాది నిజంగా మనోహర స్వామి వారు ఏ చిన్న పిల్లవాడు గాని పెద్దవాళ్ళు గాని వచ్చి అడిగితే వారికి సమాధానం చెప్తాడు అట్ల కాదు బాబు ఇట్లా అని చెప్తారు అతను చానా నిదానమైన వ్యక్తి కాబట్టి ఆయనకు మన వంతు మనకు తెలిసిన ప్రోగ్రాములు ఏదైనా ఉంటే ఆయనకు చెప్పగలరని అక్కడికి వచ్చిన భక్తులు కోరుకుంటున్నారు, ఎవరైనా బీజవాళ్ళు ఉంటే ఆయనని సంప్రదించండి ఎందుకంటే ఆయన బీద వాళ్ళ కంటే తక్కువలో చేస్తాడు ఉంటా బీదవాళ్లకు సహకరించడానికి వారి కుటుంబీకుల నుంచి అదేవిధంగా నడుస్తుంది వంటకు సంబంధించిన వస్తువులు ఇప్పిస్తే ఆయన అతి తక్కువ ఖర్చుతో ప్రోగ్రాం చేస్తాడు ఇది ప్రతి ఒక్కరు గమనించిన విషయం అని తెలుపుతున్నాను




## శ్రీ కాల్వబుగ్గ రథోత్సవాన్ని లాగిన వేలాది భక్తులు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే**

**ఈ రథోత్సవ సందర్భంగా పోలీసు వాళ్ల శ్రమకి అభినందనలు**





**ఓర్వకల్లు ఫిబ్రవరి 17, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వ శ్రీ బుగ్గ రామేశ్వరుని రథోత్సవ కార్యక్రమం రథోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఆలయ ప్రధానార్చకులు శ్రీ కళ్ళే లక్ష్మీ నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.ముందుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మరియు టిటిడి పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి కి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవాన్ని భక్తులు ఇరువైపులా తాడుతో పట్టుకొని కర్నూలు-నంద్యాల జాతీయ రహదారి వైపుకు వెళ్లి తిరిగి వెనక్కి యథా స్థానానికి రథోత్సవాన్ని తీసుకువచ్చారు. వేలాది మంది భక్తులు తరలిరావడం ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం వేల మంది భక్తులు రావడం జరిగింది,ఎలాంటి సంఘటనలు జరగకుండా,కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సీఐ లు, ఎస్సైలు ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్,ఉలిందకొండ ఎస్సై ధనుంజయ మరియు పోలీసులు భారీగా విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈ మద్దిలేటి,ఆలయ చైర్మన్ కే నారాయణ,మండల కన్వీనర్ నాగిరెడ్డి,సహకార సొసైటీ చైర్మన్ పాలకొలను సుధాకర్ రెడ్డి మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళు భక్తులకు ఇబ్బంది కలగకుండా వాళ్ళు చక్కగా విధులు నిర్వహించారు అక్కడికి వచ్చిన భక్తులు పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లను అభినందించారు





## పవిత్ర హజ్రత్ మస్తాన్ వల్లి దర్గాకు

# ముఖ్యఅతిథిగా హాజరైన నిస్సార్ అహమ్మద్

### దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 - (రిపబ్లిక్ న్యూస్) -** మదనపల్లి పట్టణ పరిధిలోని కోట వీధిలో వెలసిన పవిత్ర హజ్రత్ మస్తాన్ వల్లి దర్గాల్లో ఉరుసు సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు.

**దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు..**

కోరిన కోర్కెలు తీర్చే మస్తాన్ వలి దర్గాలో ప్రార్థనలు చేయడం ఓ ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని మదనపల్లె వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీసమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె ప్రజలు ఎంతో నమ్మకంగా భక్తిశ్రద్ధలతో కోటవీధి హజరత్ మస్తాన్ వలి దర్గాను సందర్శించి ప్రార్థనలు చేస్తారని సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి, వివాహం కొరకు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన వారికి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అంత మంచి కలుగుతుందని ప్రజలకు ఎప్పటినుంచో విశ్వాసమని వివాహం కాని వారికి వివాహం, సంతాన ప్రాప్తి లేని వారికి సంతానం కలుగుతుందని భక్తుల్లో విశ్వాసమని నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. తొలుత తహ్లీల్ ఫాతిహా ఉరుసు



సందర్భంగా మంగళవారం నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఉరుసు ఉత్సవంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛాదర్ సమర్పించి, చదివింపులు (దువ్వ) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన మస్తాన్ వలి దర్గాలో ప్రార్థనలకు ఎంతో పవిత్రత వుందని, చారిత్రకమైందని ఇక్కడ ప్రార్థనలు చేయడం ఎన్నో శుభాలను కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సౌభాగ్యంతో ఉండాలని వేడుకున్నారు. ముఖ్యంగా మదనపల్లె






నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖంగా జీవించాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తట్టి శ్రీనివాసులు రెడ్డి, ఇర్ఫాన్ షేక్, ఎన్. ఇర్ఫాన్ ఖాన్, రఫీ, కరీముల్లా, యూనస్, శంకర్ నాయక్, మల్లికార్జున రెడ్డి, జబివుల్లా, అబ్దుల్లా, అయాజ్, సయ్యద్ సాబ్ వల్లి, నూర్ మొహిద్దీన్, తాజ్, ఫక్రుద్దీన్, తాజ్ పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు, యువత పాల్గొన్నారు..

# అటవీ అధికారుల నిర్లక్ష్యం

## గ్రామ పొలాల్లో ఎలుగుబంట్ల సంచారం.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్.**

అటవీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అడవులలో సంచరించవలసిన క్రూర మృగాలు అడవులను వదిలి గ్రామాల వైపు రావడముతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు, వివరాల్లోకి వెళితే ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లె పంచాయతీ కురుకుంట్లవారి పల్లె, పెద్దూరు పంట పొలాల్లో మంగళవారం ఎలుగుబంటి సంచారం గమనించిన గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు అటవీ అధికారుల నిర్లక్ష్యం వలన మృగాలు అడవులను వదిలి గ్రామాల పంట పొలాల్లో సంచరిస్తున్నాయని ఏప్పుడు ఏమి జరుగుతుందో ఎవరైనా చంపుతాయోమో అని భయపడుతున్నామని ఆవేదన చెందుతున్నారు అడవులలో సంచరించాల్సిన మృగాలను గ్రామాల వైపు రానికుండా ప్రభుత్వము పెద్దపెద్ద కాలువలను త్రవ్వించి ఏనుగులు పులులు ఎలుగుబంట్లు గ్రామాల వైపు రాకుండా గతంలో తీసుకున్న రక్షణ చర్యలను అటవీ అధికారులు



ఎర్రచందనపు స్మగ్లర్లు లాలూచీ వల్ల ఆ కాలువలు పూడ్చ బడ్డాయని తద్వారా ఎర్రచందనపు స్మగ్లింగ్ అనువుగా ఉంటుందని ఆ కాలువలను పూద్చాడం వల్ల వన్యమృగాలు తగిన ఆహారం త్రాగునీరు లభించక గ్రామాలపై వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గత రెండు రోజుల క్రితం గాదెల పరిసర ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరించినట్లు గ్రామస్తులు తెలియజేశారు ఈరోజు గోవిందంపల్లి పంచాయతీ పరిసరాలలో ఎలుగుబంటి దర్శనం ఇవ్వడం గ్రామస్తులు ప్రమాదం పొంచి ఉందని, అధికారులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్న ఏలుగుబంటిని పట్టుకొని ప్రజల్లో నెలకొని ఉన్న భయాన్ని పోగొట్టాలని గ్రామస్తులుకోరుతున్నారు, చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టాన్ని కలిగించక ముందే అధికారులు కళ్ళు తెరిచి ప్రమాదాన్ని నివారించాలని,సత్వరమే తగు చర్యలు తీసుకొని క్రూర మృగాలు గ్రామాల వైపు రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల కోరుతున్నారు

## కొన్యాల గ్రామంలో తెలంగాణ జాతిపిత

# కెసిఆర్ జన్మదిన వేడుకలు

### కెసిఆర్ గారి ఫోటోకు పాలాభిషేకాలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్**

ఆత్నూర మండలం కొన్యాల గ్రామం లోబిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి జన్మదినాన్ని పురస్కరించుకుని హత్నూర మండలంలోని భగవాన్ గారి రామచంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్దవద్ద కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గ్రామ అధ్యక్షులు పళంచ సుధాకర్ మరియు గ్రామ యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కర్రెల గంగరాజు తెలంగాణ ఉద్యమకారులు పలంచరాజీవ్ గాంధీ ఏరుపుల రాజు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజల కలలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ గారేనని కొనియాడారు. తెలంగాణ కోసం చేపట్టిన దీక్షలు, ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కేసీఆర్ గారి దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో విశేష అభివృద్ధి



సాధించిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని వివరించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. కేసీఆర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని రామచంద్ర రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ముక్క నాయకులు స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారులిఈ కార్యక్రమంలోలిబి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భగవాన్ రెడ్డి గారి రామచంద్ర రెడ్డి కొన్యాల్ బిఆర్ఎస్ యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కర్రేల గంగారం భుజంగం రెడ్డి బండ వీరారెడ్డి సిహెచ్ వీరారెడ్డి తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పలంచ రాజీవ్ గాంధీ ఏర్పుల రాజు కంది ప్రభు ఆదాము మాదారం ప్రభు జగంపేట నర్సింలు సారోల్ల గోపాల్ పత్తి మల్లేశం జగ్గంపేట పోచయ్య పత్తి ఎల్లెందర్
జుట్టు నారాయణ జుట్టు జనార్ధన్ జుట్టు వెంకటేష్ మంగలి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# పేకాటస్తావరాలపై ఎస్సై అశోక్ ఉక్కుపాదం

**అవుకు ఫిబ్రవరి 17 రిపబ్లిక్ (న్యూస్)**

అవుకు మండలం కునుకుంట్ల పెద్దమ్మ గుడి సమీపము నందు పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించగా అక్కడ ఆడుతున్నటువంటి పదిమందిని అదుపులోకి తీసుకొని వాటి నుంచి 48100 ఒక వంద రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది అక్కడినుంచి వారని పోలీస్ స్టేషన్కు తరలించారు అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం ప్రకారం అక్కడికి వెళ్లగా అక్కడ పేకాట ఆడుతున్నటువంటి వారందరినీ అదుపులోకి తీసుకోవడం జరిగింది ఎవరైనా కూడా ఇలాంటి ఆటలకి పాల్పడితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి ఆటలాడుతున్నారన్న విషయం తెలిసిన కూడా తమ దృష్టికి తీసుకురావాలని అలాగేఎక్కువ యూత్ ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడుతున్నారని ఇటువంటి ఆటలు కూడా నేరమని వాటికి ఎవరైనా పాల్పడితే తమకు తెలిసిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి అశోక్ తెలిపారు

## టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన నాయకులకు

# శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ నాయకులు

**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 17( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమపై నమ్మకంతో మాపై ఎంతో బాధ్యత పెంచారని దాన్ని కచ్చితంగా మేము మన పార్టీ ఆది నాయకులు కెసిఆర్ గారి నాయకత్వంలో హరీష్ రావు గారికి ఆలోచన విధానంలో ఆందోల్ మండలంలో ఉన్నటువంటి పార్టీ సీనియర్ నాయకులను కలుపుకొని అభివృద్ధి చేయడంలో ముందు దశలో ఉండడం కోసం కృషి చేస్తామని వారు చెప్పారు 8వ వార్డు అభ్యర్థి నాగరత్నం గౌడ్ భవాని 9వ వార్డు అభ్యర్థి నారాయణ గౌడ్ శోభారాణి

పదవవాడు అభ్యర్థి పట్లూరి శివశేఖర్ అదేవిధంగా ఈరోజు ఫిబ్రవరి 17 ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**మల్లాపూర్ ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక భరత మాత కూడలి వద్ద మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని, ఆయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని నాయకులు పేర్కొన్నారు.





అలాగే కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి, మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అధికారులు



**మల్లాపూర్ ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా పోగల నరేష్ పొలంలోని పుచ్చకాయ తోట వద్ద జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ గారు మరియు జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించడశీ జరిగింది. ఈ సందర్భంగా పుచ్చకాయ తోటలోని సాగులో మెలకువలను రైతులకు స్వయంగా రైతు నేస్తం కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఉద్యాన పంటలకు సంబంధించిన పనిముట్లు, స్ప్రేయర్లు, గడ్డి కోసే మిషిన్లు, 50 శాతం సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా రైతులు కోరిన విధంగా తేనెటీగల పెంపకం కోసం బాక్సులను కూడా 50% సబ్సిడీపై ఇస్తున్నట్లు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. పుచ్చకాయ సాగు చేసే రైతులకు మల్చింగ్, డ్రిప్ సబ్సిడీ తదితర పథకాలను ఉద్యాన శాఖ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేంద్రీయ పద్ధతి ద్వారా పుచ్చకాయ సాగు చేస్తున్న ముత్యంపేట గ్రామంలోని రైతు శ్రీనివాస్ పుచ్చకాయ తోటను కూడా సందర్శించడం జరిగింది. ఇట్టి క్షేత్ర సందర్శనలో వ్యవసాయ సహాయ సంచాలకులు నాయుడు, వ్యవసాయ అధికారి టెక్నికల్ శ్రీనివాస్, ఉద్యాన అధికారి శ్రీనివాస్ , అర్చన వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి, తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మేము మనుషులమే

## పని ఒత్తిడి తగ్గించండి :అధికారులకు మొర.



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సిబ్బంది పని భారం ఎక్కువగా ఉన్నదని, మేము మనుషులమే అధికారులు మా మొర ఆలకించి పని భారం, ఒత్తిడిని అధికారులు తగ్గించాలని మంగళవారం ఓబులవారిపల్లి మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది నిరసన తెలియజేశారు, అనంతరం తాహసిల్దార్ యామినికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని విధాల వీఆర్ఏ మరియు వీఆర్వోలు కార్యాలయం సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలకు, ప్రజలకు, సంబంధించిన వివిధ సర్టిఫికెట్లు మంజూరు అలాగే ఇతరత్రా విధులు పట్ల ఒత్తిడి ఎక్కువ అవడంతో విధులు నిర్వహించలేకపోతున్నామని వీఆర్వోల సంఘం నాయకులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపట్టారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు, ఏంఆర్ఐ మల్లికార్జునరెడ్డి,వీఆర్వోలు శంకరయ్య, భవాని,మనోహర్, హరి ప్రసాద్ రాజు, కార్తికేయ, సర్వేయర్ నాగలక్ష్మి వీఆర్ఏలు పేరయ్య,సురేంద్ర, రాజు తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు



# ప్రియురాలి మోజులో పంచాయతీ సెక్రెటరీ

- ▶పంచాయితీ నిధులు ప్రియురాలు ఖాతాలో జమ
- ▶భార్యపై అదనపు కట్నం కోసం వేధింపులు
- ▶ సెక్రటరీ సాకే ఉదయ్ కుమార్ పై చర్యలు తీసుకోండి
- ▶ వేధింపులకు గురి చేస్తున్నాడు ఆత్మహత్యే శరణ్యం
- ▶ సెక్రటరీ కి ఉజ్జినయ్య, లక్ష్మీదేవి లే సపోర్ట్
- ▶తనకు న్యాయం చేయండి కలెక్టర్ మేడమ్
- ▶వేధింపులకు గురైన హరి కీర్తి మనోవేదన






**రిపబ్లిక్ క్రైమ్, ఫిబ్రవరి 17, నంద్యాల జిల్లా**
వేదమంత్రాలు సాక్షిగా వారిద్దరూ పెద్దల సమక్షంలో పెళ్లి జరిగింది. గత సంవత్సరం క్రితం నుంచి ఎలాగైనా కట్టుకున్న భార్యను వదిలించుకోవాలని పన్నాగం పన్నాడు. బంగారు, అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడు. అయినా ఆమె తన బర్తే కదా..అని సర్దుకు వచ్చింది. గత కొద్ది కాలంనుంచి ... ప్రియురాలు మోజులో పడ్డాడు.అనుకున్నదే అదనుగా... ఆలోచించి.. తన మైండ్ కి పదును పెట్టాడు.

## ప్రభుత్వ సొమ్మును విలాసవంతమైన జీవితానికి ఖర్చు

కట్టుకున్న భార్యను వేధింపులకు గురి చేస్తున్న నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం, కొలిమిగుండ్ల, గర్విమాని పల్లి పంచాయతీ సెక్రెటరీ సాకే ఉదయ్ కుమార్ బంగారు, అదనపు కట్నం కోసం సూటిపోటి మాటలతో వేధిస్తూ హరి కీర్తి ని మనోవేదనకు గురి చేశాడు. తనను ఎలాగైనా వదిలించుకోవాలని దురుద్దేశంతోనే ఈ దుర్మార్గ పనికి ఒడిగట్టాడు. విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు అలవాటుపడ్డ పంచాయతీ సెక్రెటరీ ఉదయ్ కుమార్ ప్రియురాలు మోజులో పడి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల నిధులను ప్రియురాలు వీణా ఖాతాలో జమ చేయడం చాలా దుర్మార్గమైందని ఆమె చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సొమ్మును విలాసవంతమైన జీవితానికి ఖర్చు చేసేందుకు అధికారం ఎవరిచ్చారని ఆమె మండిపడ్డారు.

## వీణ అనే యువతిని పెళ్లి చేసేందుకు సిద్ధపడ్డాడు

తనకు విడాకులు ఇచ్చి.. మరో అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి సన్నద్ధమయ్యాడన్నారు. ప్రియురాలు మోజులో తనకు పెళ్లి కాలేదని చెప్పి.. ఆమెకు దగ్గరయ్యాడన్నారు. హరి కీర్తిని పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుని మోసం చేసి,అంతకు ముందు మరో అమ్మాయిని పెళ్లి చేసుకొని, ఆ యువతిని కూడా మోసం చేసి, అవన్నీ కప్పిపుచ్చి మళ్లీ నన్ను పెద్దల సమక్షంలోనే పెళ్లి చేసుకున్నాడన్నారు. సాకే ఉదయ్ కుమార్ కు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి వీణ అనే యువతిని ఇచ్చి పెళ్లి చేసేందుకు సిద్ధపడ్డారన్నారు. పెళ్లయి, మరో యువతిని పెళ్లి చేసుకుని, ఆ అమ్మాయిని కూడా మోసం చేసి, మరో యువతని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్న సెక్రటరీ సాకే ఉదయ్ కుమార్ బండారాన్ని అతని భార్య హరి కీర్తి బయట పెట్టింది. దీంతో పంచాయతీ సెక్రెటరీ బండారం బట్టబయలైంది.

### వేధింపులకు గురి చేస్తున్నాడు

2020 అక్టోబర్ 18న హరి కీర్తిని పంచాయతీ సెక్రెటరీ సాకే ఉదయ్ కుమార్ వివాహం చేసుకున్నాడు. గత కొద్ది కాలం నుంచి సూటిపోటు మాటలతో బంగారు, అదనపుకట్నం కోసం ఎన్నో రకాలుగా ఉదయ్ కుమార్ టార్చర్ చేస్తున్నారని హరి కీర్తి వాపోయారు. తనపై లేనిపోని నిందలను కల్పించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. అందులో భాగంగా తనపై అసత్య ఆరోపణలు చేస్తూ... తన తల్లిదండ్రుల ఇంటి పక్కన ఉన్న అమ్మాయితో సాకే ఉదయ్ కుమార్ అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఆమె తెలిపారు.

## విలాసాల కోసం నిధులు దుర్వినియోగం

ప్రియురాలు వీణ ఖాతాలోకి ఒకసారి రూ.90 వేలు, మరోసారి రూ.48 వేల రూపాయలను గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సొమ్మును జమ చేశారని ఆమె మండిపడ్డారు. వీణ అనే యువతి ఖాతా లోకి పంచాయతీ సొమ్మును జమ చేసావని భార్య ప్రశ్నిస్తే.అది నా డబ్బు నా ఇష్టం, నా ఉద్యోగం అడగడానికి నువ్వెవరు అని ఎదురు తిరిగి బెదిరిస్తున్నాడని ఆమె వాపోయారు. ప్రజల సొమ్మును విలాసాలకు ఖర్చు చేస్తూ.. జల్సాలకు అలవాటు పడిన పంచాయతీ సెక్రెటరీ.. డబ్బు ఆస్తిని చూపిస్తూ అమ్మాయిలను మోసం చేస్తూ... అమ్మాయిల జీవితాలతో చెలగాటమాడుతున్న పంచాయతీ సెక్రెటరీ పై జిల్లా కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## అమ్మాయిల జీవితాలతో చెలగాటం


అన్న ఉజ్జినయ్య వదిన లక్ష్మీదేవి, ఉషారాణి, వెంకట్ కుటుంబ సభ్యులు అందరూ.. కూడా అతనికి సహకరిస్తూ ... అమ్మాయిల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. తనను పెళ్లి చేసుకుని కూడా మరో యువతి తో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఆమె మండిపడ్డారు. విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడిన .. సెక్రటరీ ఉదయ్ కుమార్ కు ఇది తప్పని గద్దించాల్సిన కుటుంబ సభ్యులే పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారని ఆమె వాపోయారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ ను ఆమె వేడుకున్నారు.

## అక్రమ సంబంధాన్ని కప్పిపుచ్చేందుకు డబ్బు బలం

ప్రభుత్వ ఉద్యోగం ఉంది అనే ధీమాతో కట్టుకున్న భార్యకే విడాకులు ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు కొలిమిగుండ్ల గ్రామపంచాయతీ సెక్రటరీ సాకే ఉదయ్ కుమార్. అధికారులకు ఆయన భార్య హరి కీర్తి ఫిర్యాదు చేయడం జరిగింది.అసలే ప్రభుత్వ ఉద్యోగి, ఆపై తనకున్న పలుకుబడితో తన భార్య చేసిన ఫిర్యాదులన్నింటినీ కూడా అధికారులకు అందినప్పటికీ ఆ ఫిర్యాదులకు న్యాయం జరిగేనా...

### తమకు న్యాయం చేయండి కలెక్టర్ సారూ

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం గర్విమాని పల్లి పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సాకే ఉదయ్ కుమార్ తనను మానసికంగా వేధిస్తూ... విడాకులు ఇవ్వమని టార్చర్ చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగం ఉందనే ధీమాతో , ఆయన పలుకుబడితో నన్ను అడ్డు తొలగించుకునేందుకు పన్నాగం పన్నాడు... మరో యువతి మోజులో పడి నన్ను మెంటల్ గా టార్చర్ చేస్తున్నాడన్నారు. ఆయన పెట్టే టార్చర్ కు ఆత్మహత్యే శరణ్యమని జిల్లా కలెక్టర్ ను ఆమె వేడుకున్నారు. జిల్లా కలెక్టర్ తమపై దయవుంచి పంచాయతీ సెక్రటరీ సాకే ఉదయ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని హరి కీర్తి అయిన నాకు న్యాయం చేసి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.






# చూపు లేకున్నా జ్ఞాన దీపం వెలిగిస్తున్న గురువు రాఘవయ్య




## మిలిటరీ కాలనీ జెడ్పీ హైస్కూల్‌లో అంధ ఉపాధ్యాయుడి ఆదర్శ సేవలు : విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 17)**
చూపు లేకపోవడం జీవితానికి అడ్డంకి కాదని తన కార్యాచరణతో నిరూపిస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడు రాఘవయ్య. కర్నూలు మిలిటరీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన, జ్ఞాననేత్రంతో వందలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న రాఘవయ్య తన బాధ్యతల విషయంలో ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. చూపు లేకపోవడం ఆయనకు అడ్డంకిగా మారకపోగా, మరింత దీక్షతో పనిచేయడానికి ప్రేరణగా నిలిచింది. పాఠ్యాంశాలపై ఉన్న పట్టుతో పాటు అసాధారణ జ్ఞాపకశక్తి ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

తెలుగు బోధనలో ఆయనకు ప్రత్యేక నైపుణ్యం ఉంది. కేవలం మాటల ద్వారానే క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరిస్తారు. ఏ పాఠం ఏ పేజీలో ఉందో కూడా ఖచ్చితంగా గుర్తుంచుకునే మెమరీ పవర్ ఆయన సొంతం. బ్రెయిలీ లిపి సహాయంతో నోట్స్ సిద్ధం చేసుకుంటూ, తరగతి గదిలో అనర్గళంగా బోధించడం విద్యార్థులను ఆకట్టుకుంటోంది.

తరగతి గదిలో క్రమశిక్షణకు ఆయన ఇచ్చే ప్రాధాన్యం ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఎవరు ఎక్కడ కూర్చున్నారు, ఏమి చేస్తున్నారు అనే విషయాలను వినికిడి శక్తితోనే పసిగట్టడం ఆయన సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. మధ్య మధ్యలో విద్యార్థుల పేర్లు పెట్టి ప్రశ్నలు అడుగుతూ వారి శ్రద్ధను పరీక్షిస్తారు. ప్రతి విద్యార్థి స్వరాన్ని గుర్తుపట్టడం ఆయనకు సహజ నైపుణ్యంగా మారింది.

రాఘవయ్య పాత్ర కేవలం ఉపాధ్యాయుడిగానే పరిమితం కాలేదు. విద్యార్థులకు మార్గదర్శిగా, కౌన్సిలర్‌గా వ్యవహరిస్తూ వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల్లో చదువుపై నమ్మకం కల్పిస్తూ ముందుకు నడిపిస్తున్నారు.

ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం మరియు పలు స్వచ్ఛంద సంస్థలు రాఘవయ్యను ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కరించాయి. “కళ్లు లేకపోయినా ఆయన మాకు వెలుగు చూపిస్తున్నారు” అని విద్యార్థులు గర్వంగా చెప్పుకోవడం ఆయన ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ రాఘవయ్య గత ఏడు సంవత్సరాల నుంచి ఇక్కడ స్కూల్లో తెలుగు విద్యాబోధన చేస్తున్నారని అతను బోధించే విధానం ఎంతో సూక్ష్మంగా సరళంగా ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా విద్యాబోధన అందిస్తున్నారని మా పాఠశాలలో ఆయన విద్యను బోధించడం మాకెంతో గర్వకారణంగా ఉంది అని ఆమె అన్నారు

విద్యార్థులను రాఘవయ్య విద్యా బోధన గురించి అడగగా ఖచ్చితమైన విద్యాబోధన చేస్తున్నారని ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను చెప్తారని ప్రతి క్లాస్ రూమ్ లో విద్యార్థి పేరు అతని కదలికలను కేవలం వినికిడి ద్వారా అర్థం చేసుకొని వారు ఏ విధంగా అయితే చదువుతారో అర్థం చేసుకొని వారికి ఏ విధంగా చదవాలో ఏ విధంగా చదివితే వారికి త్వరగా పాఠ్యాంశాలు తెలుస్తాయో అదేవిధంగా చెప్పడం ఆయనకు మాత్రమే సొంతమని విద్యార్థులు అన్నారు

రాఘవయ్య జీవితం సమాజానికి స్పష్టమైన సందేశం ఇస్తోంది సంకల్పం ఉంటే అసాధ్యం అనేది లేదని, శారీరక పరిమితులు మనసు దృఢత్వాన్ని అడ్డుకోలేవని. తన పరిమితుల్లోనే సమాజానికి విద్యాదానం చేస్తూ నిజమైన గురువు ఎవరో ఆయన మరోసారి నిరూపిస్తున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com